| అనేకమంది ప్రవక్తలు | వారి ఉద్యమం |
|---|---|
| ప్రవక్త ఆదమ్<br>ప్రవక్త నూహ్<br>ప్రవక్త ఇబ్రాహీమ్<br>ప్రవక్త ఏసుక్రీస్తు<br>ప్రవక్త ముహమ్మద్<br><br>వారందరిపై శాంతి కురియుగాక | • ఏక దైవభావనను నొక్కి చెప్పారు<br>• అసత్య దేవుళ్ళను, విశ్వాసాలను తిరస్కరించారు<br>• దేవుని ఎలా ప్రార్థించాలో తెలియజేశారు<br>• సన్మార్గానికి ఉదాహరణగా నిలిచారు<br>• దైవవిధేయతకు లభించే బహుమతి (స్వర్గం) గురించి తెలియజేశారు<br>• అవిధేయతకు శిక్ష గురించి హెచ్చరించారు |

ఒకేఒక్కడైన, నిజమైన దేవుని ప్రార్థించాలన్న ఒకేమాదిరి విలువైన సందేశాన్నిచ్చి దేవుడు ప్రతి కాలంలోను దైవప్రవక్తలను ప్రభవింపజేశాడు. ముస్లిములు ప్రవక్తలందరినీ గౌరవిస్తారు, ప్రేమిస్తారు. కాని ప్రవక్తలను ఆరాధించరు. ప్రవక్తలకు దైవత్వం ఆపాదించరు. దైవత్వం అనేది కేవలం దేవునికి మాత్రమే స్వంతం.

## జీవితలక్ష్యం

దేవుడు అత్యంత వివేకవంతుడు. మనిషిని దేవుడు లక్ష్యరహితంగా, గమ్యరహితంగా తిరగడానికి సృష్టించలేదు. కేవలం భౌతికావసరాలు, వాంఛలు తీర్చుకోడానికి మనిషి సృష్టించబడలేదు. మనిషికి అత్యున్నతమైన లక్ష్యం ఉంది. ఒకే ఒక్క దేవుని గుర్తించిఆయన్ను మాత్రమే ఆరాధించడం. ఆ విధంగా మనం దేవుని మార్గదర్శనం ప్రకారంజీవితం గడపగలం. ఈ మార్గదర్శనం మనకు అన్ని రంగాల్లోను సంతృప్తికరమైన,సాఫల్యవంతమైన జీవితం గడపడానికి తోడ్పడుతుంది.

దేవుని అపరిమితమైన జ్ఞానవివేకాలప్రకారం ఆయన మనను సృష్టించి తనను గుర్తించే అవకాశాన్నిచ్చాడు. మన జీవితాలను అనుభవిస్తూ, మన స్వంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛనిచ్చాడు.

ఇస్లామ్ సంపూర్ణమైన, ఆచరణాత్మకమైన జీవనవిధానం. సమతులమైన, చక్కని, సమాజానికి తోడ్పడేలా ముస్లిములను తీర్చిదిద్దుతుంది. ఇస్లామ్‌లో ఆరాధన అన్నది కేవలం ప్రార్థనలకు, వేడుకోళ్ళకు పరిమితం కాదు. ఇది ఒక విస్తృతమైన పదం. దేవుని ప్రసన్నత లభించే ప్రతి పని ఆరాధన కిందికే వస్తుంది.

- నిజాయితీగా సంపాదించి జీవించడం
- తల్లిదండ్రులను గౌరవించడం
- అణిచివేతను ప్రతిఘటించడం
- న్యాయం కోసం నిలబడడం
- అనాథలను ఆదుకోవడం
- పొరుగువారి పట్ల సానుభూతితో ఉండడం
- పర్యావరణ పరిరక్షణ
- దేవుని పట్ల శ్రద్ధ కలిగ ఉండడం
- సహనం, వినమ్రత కలిగి ఉండడం
- సత్యాన్ని పలకడం
- సమాజానికి ఉపయోగపడడం
- కుటుంబానికి అవసరమైన సదుపాయాలు కల్పించడం

ఆరాధనకు సంబంధించిన పనులన్నింటిలోను దేవుని ప్రసన్నత పొందాలన్నది ముఖ్యోద్దేశంగా ఉండాలి. ఇస్లామీయ మార్గదర్శనం ప్రకారం వాటిని చేయాలి.

## ఇస్లామ్ ఏమంటుంది?

- **మహిళలు**: ఇస్లామ్‌లో మహిళలకు అత్యున్నతమైన గౌరవమర్యాదలున్నాయి. వారి పట్ల ప్రేమతో, గౌరవంతో, మర్యాదగా వ్యవహరించాలి. వారు పురుషునికి భాగస్వాములు. వారి పట్ల అణిచివేతను ఎట్టి పరిస్థితుల్లోను సమర్థించడం జరగదు.
- **టెర్రరిజమ్:** సమాజశ్రేయం కోసం, అణిచివేత విస్తరించకుండా ఉండడానికి, న్యాయాన్ని పెంపొందించడానికి జరిగే పోరాటాన్ని ఇస్లామ్ అనుమతిస్తుంది. అయితే అమాయకులైన, నిరాయుధులైన ప్రజలను లక్ష్యంగా చేసుకోవడం అత్యంత ఖండించదగిన చర్య. ఇది పూర్తిగా ఇస్లామ్‌లో నిషిద్ధం.
- **హలాల్ ఆహారం:** ముస్లిములు తినడానికి అనుమతించబడినవన్నీ హలాల్ ఆహారం. పశుమాంసం, పక్షిమాంసాలను వాటికి అతి తక్కువ నొప్పి కలిగేలా జిబహ్ చేయాలి. జిబహ్ చేస్తున్నప్పుడు దేవుని పేరును స్మరించాలి.
- **పరిణామక్రమం:** దేవుడు మొదటి మానవుడిని సృష్టించాడు. ఆయనే ఆదమ్. సంపూర్ణంగా మనిషి ఆకారంలో సృష్టించాడు. కోతులనుంచి మనిషి ఉద్భవించాడన్న వాదనకు ఇది వ్యతిరేకమైనది. దీన్ని సైన్సు ప్రత్యక్షంగా నిరూపించనూ లేదు, ఖండించనూ లేదు. ఎందుకంటే ఇది ఒక చారిత్రకమైన, ఒకేఒక్కసారి జరిగిన సంఘటన. ఇది ఒక దైవమహిమ. మనిషి తప్ప మిగిలిన ప్రాణుల గురించి ఇస్లామీయ గ్రంథాలు ఏమీ చెప్పలేదు. దేవుడు తనకు ఇష్టమైన పద్ధతిలో, పరిణామ క్రమం ప్రకారమో లేక వాటి ప్రస్తుత ఆకారంలోనో తనకిష్టమైన




సంప్రదించండి

**ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్**

IIC

040 - 6832 7832 - Hyderabad

# ఇస్లామ్ పరిచయం



- ఆచరణాత్మకమైన సమతుల్యమైన జీవనవిధానం
- దైవంతో సన్నిహిత, ప్రత్యక్ష సంబంధం
- విశ్వజనీనమైన, కాలాతీతమైన సందేశం

**మౌలిక విషయాలు** తెలుసుకుందాం

**040 - 6832 7832**

**Toll Free 1800 572 3000**

**www.discovertruepath.com**

**You Tube : DiscoverTruePath**

# ఇస్లామ్ అంటే ఏమిటి?

ఒకే ఒక్కడైన నిజమైన దేవుని విశ్వసించి ఆయన్నే ఆరాధించడం ఇస్లామ్. (అరబీలో దేవుణ్ణి అల్లాహ్ అంటారు). ప్రవక్త ముహమ్మద్ (ఆయనపై శాంతి కురియుగాక) దేవుని చిట్టచివరి ప్రవక్తగా విశ్వసించడం.

ప్రపంచంలో ప్రతి నలుగురిలో ఒకరు ముస్లిమ్. దాదాపు 1.5 బిలియన్ల ముస్లిములు ప్రపంచంలో నివసిస్తున్నారు.

ఇస్లామ్‌ను అనుసరించేవారిని ముస్లిములంటారు. వారు ఏ జాతికైనా, ఏ ప్రాంతానికైనా చెందినవారు కావచ్చు.

## విశ్వాసము & వైఖరి

దేవుడు తన చిహ్నాలద్వారా తనను గుర్తించాలని చెబుతున్నాడు. దేవుని గుర్తించడం మనిషి బాధ్యతగా దేవుడు తెలియజేశాడు. ఈ జీవిత పరీక్షలో ఇది కూడా ఒక భాగం. సరయిన వైఖరి లేకున్నట్లయితే, ఎంత సమాచారం తెలిసినా, ఎంత చెప్పినా ఒక మనిషి విశ్వసించడం అనేది జరగదు.

| ✓ | ✗ |
|---|---|
| నిష్పక్షపాత వైఖరి & అవగాహనా గుణం | ముందస్తు అడ్డంకులు/ విశ్వసించడానికి వ్యతిరేకమైన అపోహలు |
| విధేయత & నిజాయితి | గర్వము / అహంకారం |
| మన లక్ష్యం గురించి ఆలోచన దేవుని చిహ్నాలను గుర్తించే వైఖరి | కేవలం భౌతిక ప్రపంచంపై దృష్టి |
| దేవుని చిహ్నాలను గుర్తించే వైఖరి | అన్నింటినీ అర్థంలేనివిగా తోసిపుచ్చడం |

## కారణం 1 : విశ్వావిర్భావం

దేవుని విశ్వసించడానికి మొదటి కారణం విశ్వావిర్భావానికి సంబంధించినది

విశ్వం ఎలా ఉనికి లోకి వచ్చింది?

- ✗ ఏదీ లేని స్థితి నుంచి వచ్చిందా? ఏదీ లేని స్థితి నుంచి ఏదీ రాదు. కాబట్టి ఇది నిజం కాదు.
- ✗ తనకు తానే సృష్టించబడిందా? ఈ మాట అహేతుకమైనది. ఒక తల్లి తనకు తానే జన్మనిచ్చిందని చెప్పడంలాగుంది.
- ✗ అనాది నుంచి విశ్వం ఉందా? లేదు. ఆధునిక విజ్ఞానశాస్త్రం ప్రకారం విశ్వం ఎల్లప్పుడు లేదు. ఒక ప్రారంభం దీనికి ఉంది.
- ✓ ఇది సృష్టించబడిందా? అవును. ముస్లిములవిశ్వాసం ప్రకారం విశ్వానికి అతీతమైన శక్తి దీన్ని సృష్టించింది. .. ఆ శక్తి దైవం.

**Q.** అయితే దేవుని ఎవరు సృష్టించారు?

**A.** దేవుడు సృష్టించబడలేదు. విశ్వము, ఇతర సృష్టి మాదిరిగా ఆయన సృష్టించబడలేదు. ఆయన నిత్యుడు.ఎల్లప్పుడు ఉన్నవాడు. ఆయనకు ప్రారంభం లేదు.

## కారణం 2 : విశ్వంలో క్రమబద్ధత

దేవుడు ఉన్నాడని విశ్వసించడానికి మరో చాలా సరళమైన కారణం విశ్వంలోని క్రమబద్ధత గురించి ఆలోచించడం.

1. ఏదైనా క్రమబద్ధంగా ఉంటే అందులో వివేచనా, వివేకాలున్నాయని అర్థం.
2. మన సౌరకుటుంబంలో అత్యున్నతస్థాయి క్రమబద్ధత ఉంది. సంక్లిష్టమైన భౌతిక నియమాలు, చట్టాలు పనిచేస్తున్నాయి.
3. విశ్వంలోని ఈ క్రమబద్ధత సృష్టికర్త వివేచనా వివేకాలను సూచిస్తోంది.

విశ్వంలోని అనేక అంశాలను పరిశీలిస్తే జీవానికి తోడ్పడేవిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో ఏ కాస్త తేడా వచ్చినా జీవం మిగలదు. ఉదాహరణకు

- ఓజోన్ పొర
- భూమిపై పొర మందం
- వాతావరణంలో ఆక్సిజన్ శాతం
- సూర్యుని నుంచి దూరం
- సూర్యుడు, భూమి, చంద్రుల పరిమాణంలో ఖచ్చితమైన కొలతలు

ఇలాంటి అద్భుతమైన, సంక్లిష్టమైన, మహెూన్నతమైన విశ్వం దానికదే యాధృచ్ఛికంగా, ఎలాంటి పర్యవేక్షణ లేకుండా ఏర్పడగలదా? ఇస్లామ్ వైజ్ఞానిక ఆలోచనలను, పరిశోధనలను ప్రోత్సహిస్తుందని గుర్తించాలి. దేవుడు తన సృష్టిలో పొందుపరచిన అనేక నియమాలను అర్థం చేసుకోవడానికి, దేవుని శక్తిసామర్థ్యాలను గుర్తించడానికి సైన్సు తోడ్పడుతుంది.

## కారణం 3 : దైవిక అవతరణలు - దివ్యఖుర్ఆన్

దేవుని ఉనికికి సంబంధించిన బలమైన వాదనను దివ్యఖుర్ఆన్ మనకందిస్తుంది. దివ్యఖుర్ఆన్ శైలి, అందులోని వివేచన, మార్గదర్శనం, వాగ్ధాటి, పాఠకుని సంబోధించే అద్భుతమైన పద్ధతి ఇవన్నీ సాటిలేనివి. ఇందులో...

- లోపాలు, వైరుధ్యాలు లేవు
- దేవుని గురించి స్వచ్ఛమైన స్పష్టమైన నిర్వచనం
- అరబీ సాహిత్య సౌందర్యానికి అద్భుత ఉదాహరణ
- నిరక్షరాస్యుడైన ప్రవక్త ముహమ్మద్ ద్వారా అవతరించింది
- 14 వందల సంవత్సరాలుగా ఎలాంటి మార్పులు లేకుండా భద్రంగా ఉంది
- మానవ ప్రవృత్తి గురించి లోతయిన భావాలు
- కోట్లాది మంది కంఠస్థం చేస్తున్నారు
- ఇందులో వైజ్ఞానిక వాస్తవాలు, ఆ కాలంలో ఎవరికీ తెలియని వైజ్ఞానిక వాస్తవాలున్నాయి

"భూమిలో ఎన్నో నిదర్శనాలున్నాయి. స్వయంగా మీలోనూ ఉన్నాయి. మీరు ఆలోచించరా?" (దివ్యఖుర్ఆన్ 51:20,21)

# దేవుడు ఎవరు?

- ఇస్లామ్‌లోని అద్భుతమైన విషయమేమంటే, ఎలాంటి రాజీలేకుండా, దైవానికి సంబంధించి సమగ్రమైన, సంపూర్ణమైన, సమున్నతమైన, ఏకత్వభావనను ఆమోదిస్తుంది.
- దేవుడు ఒక్కడే. ఒకేఒక్కడు. అద్వితీయుడు, ఆయనకు ప్రత్యర్థులు, సాటిసమానం, భాగస్వాములు, భార్యాబిడ్డలు ఎవ్వరూ లేరు.
- అన్ని ఆరాధనలకు అర్హుడు దేవుడొక్కడే. ప్రత్యక్షంగా, మధ్యవర్తులు లేకుండా, కేవలం దేవునికి మాత్రమే జరిగే ఆరాధనలు.
- ఆయన పరిపూర్ణుడు, లోపరహితుడు, ఆయనకు ఎలాంటి పరిమితులు లేవు, ఎలాంటి బలహీనతలు లేవు.
- ఆయన అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు. మనం పరి పూర్ణంగా లేమన్నది ఆయనకు తెలుసు. మన వల్ల పాపాలు జరుగుతాయని కూడా ఆయనకు తెలుసు. అయితే ఎల్లప్పుడు మనం మన పొరబాట్లను గ్రహించి అంగీకరించాలి. నిజాయితీగా క్షమాభిక్ష వేడుకోవాలి.
- ఇస్లామ్‌లో దైవభావనను అర్థం చేసుకునే ప్రయత్నంలో మనం ముందుగా ఏసుక్రీస్తుకు ఇవ్వబడిన హెూదా గురించి మాట్లాడుకోవలసి ఉంటుంది. ఎందుకంటే, ఈ విషయమై చాలా అయోమయం, వాదనలు ఉన్నాయి.

ఇస్లామ్ ప్రకారం ఏసుక్రీస్తు గౌరవనీయులైన దేవుని ప్రవక్త. దేవుని సందేశహరుడు. కాని ముస్లిములు ఆయన్ను ఆరాధించడం జరగదు. ఎందుకంటే, ఆరాధనకు అర్హుడు కేవలం దేవుడు మాత్రమే. దేవుడే ఏసుక్రీస్తును సృష్టించాడు. దేవుడే సమస్తాన్ని సృష్టించాడు. అందువల్ల ఏసు క్రీస్తును దేవునిగా విశ్వసించడం, లేదా దైవ కుమారునిగా విశ్వసించడం లేదా త్రిత్వంలో భాగంగా విశ్వసించడం అనేవి ఇస్లామ్‌లో దేవునికి సంబంధించిన స్వచ్ఛమైన బోధనలకు విరుద్ధమైన విశ్వాసాలు.

| | |
|---|---|
| ఏసుక్రీస్తు దేవుడైనట్లయితే ఆయన ఎవరిని ప్రార్థించినట్లు? | ఏసుక్రీస్తుకు సంబంధించి క్రైస్తవ బోధనల్లో మనకు కనబడేదేమంటే, దేవుడు ప్రత్యేకంగా ఉన్నట్లు ఏసుక్రీస్తు మాట్లాడడం, వ్యవహరించడం. ఉదాహరణకు ఏసుక్రీస్తు దేవుని ప్రార్థించెను వంటి వాక్యాలు. |
| దేవుడు పరిపూర్ణుడు, అసంపూర్ణుడు రెండూ అని ఎలా చెప్పగలం? | ఏసుక్రీస్తు జన్మించారు. ఆయన ఆహారం తినేవారు, నిద్రించేవారు, ఆయనకున్న జ్ఞానం కూడా పరిమితమైనది. ఈ లక్షణాలన్నీ దేవుని లక్షణాలకు విరుద్ధమైనవి. దేవుడు పరిపూర్ణుడు. మనిషి అందుకు వ్యతిరేకం. |
| దైవ కుమారుడు అంటే నిజమైన అర్థమేమిటి? | ప్రారంభ కాలంలోని బైబిల్ భాషలో దైవకుమారుడు అనే పదాన్ని పుణ్యపురుషులను ఉద్దేశించి సాంకేతికంగా ఉపయోగించేవారు. చాలా మంది పుణ్యపురుషులను దైవకుమారులుగా చెప్పడం జరిగేది. ఈ పదం కేవలం ఏసు క్రీస్తుకు మాత్రమే ప్రత్యేకంగా ఉపయోగించిన పదం కాదు. భౌతికంగా, నైఘంటికంగా కుమారుని కలిగి ఉండడం అన్న మాట దేవునికి వర్తించేది కాదు. |

**Q.** దేవుడు ఏదైనా చేయగలిగినప్పుడు ఆయన మనిషిగా ఎందుకు రాకూడదు?

**A.** దేవుడు ఎల్లప్పుడు పరిపూర్ణంగానే ఉంటాడు. పరిపూర్ణత విషయంలో రాజీపడే పని ఏదీ ఆయన చేయడు. అంటే, దైవలక్షణాలకు విరుద్ధమైన పనులేవీ దేవుడు చేయడు. అందువల్ల దేవుడు మనిషిగా మారడం అంటే మనిషి లక్షణాలను స్వీకరించడం. అప్పుడు ఆయన దేవునిగా మిగలడు.